తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
11 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామరావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఏప్రిల్ 20 నుండి 27 వరకు నిర్వహించే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామరావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు రెండు సేషన్ లలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం వరకు రెండో సెషన్ లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో ఓపెన్ టెన్త్ పరీక్షల కొరకు 6 పరీక్ష కేంద్రాలు, ఓపెన్ ఇంటర్ పరీక్షల కోసం 11 సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో 990 మంది పదో తరగతి, 2012 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష రాసేలా ఏర్పాటు చేశామన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం 6గురు సిట్టింగ్ స్క్వార్డ్, 50 మంది ఇన్విజలేటర్లు, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం 11 మంది సిట్టింగ్ స్క్వార్డ్, 101 మంది ఇన్విజలేటర్ల ను పరీక్షల నిర్వహణకు నియమించడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సెంటర్ దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా పరీక్షా కేంద్రాలకు తీసుకురాకుడదని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చెరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్దంగా ఉంచాలని అదనపు కలెక్టర్ చెప్పారు.పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డిఐఈఓ భానునాయక్, ఆర్టీసీ,పోస్టల్, వైద్యశాఖ, పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి గడపకు సంక్షేమం

# ప్రతి రైతుకు భరోసా

## మంత్రి పొంగులేటి

**పాలేరు ఏప్రిల్ (10) జనంసాక్షి**
ప్రతి గడపకు సంక్షేమం ప్రతి రైతుకు భరోసా అని రాష్ట్ర రెవిన్యూ గ్రహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు కూసుమంచి మండలం పోచారం గ్రామంలోన 1’52 కోట్లతో వ్యవసాయ సహకార పరపతి సంఘం నిర్మించిన గోడౌన్ ప్రారంభోత్సవ. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పండిన. ప్రతి వడ్ల గింజలు కొనుగోలు చేస్తామని అలాగే సన్న వడ్ల కు 500 రూ బోనస్. ఇస్తామని రైతును రాజు చేయడం లక్ష్యంగా పని చేస్తున్న మని తెలిపారు కూసుమంచి. క్యాంపు కార్యాలయంలో 191 మందికి 58’58 లక్షల ముఖ్యమంత్రి.సహాయనిధి.చెక్కులు పంపిణీ చేశారు.


అంబటి తరుణ్ రెడ్డి


గాదె నరేందర్ రెడ్డి

### రసవత్తరంగా హిందుస్తాన్


# పరిశ్రమ కార్మిక ఎన్నికలు

## కొత్త లీడర్ కావాలనుకుంటున్న యువ కార్మికులు

## అనుభవం ఉన్నవారే లీడర్ గా ఉండాలనుకుంటున్న సీనియర్ కార్మికులు, పోటా పోటీగా ప్రచారాలు

**బీబీనగర్ (జనంసాక్షి):**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేరుగాంచిన బీబీనగర్ మండలం చిన్నరావుల పల్లి గ్రామ పరిధిలో గల హిందుస్థాన్ సానిటరీ వేర్ పరిశ్రమలో ఈనెల 18న జరగనున్న కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. హిందుస్థాన్ పరిశ్రమలో రెండేళ్ల కొకసారి కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. ఈ పరిశ్రమలో భువనగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్మికులతో పాటు, ఆలేరు మండలంలోని బొమ్మలరామారం ఇతర మండల కార్మికులు పనిచేస్తుండడంతో ఈ పరిశ్రమలోని ఎన్నికలు రాజకీయ రంగును పులుముకున్నాయి. దీంతో ప్రధాన పార్టీలకు గెలుపు ఓటమిలు చాలెంజిగా మారుతూ వస్తున్నాయి. పరిశ్రమ ఎన్నికల ద్వారా రాజకీయంగా గుర్తింపు పొందేందుకు రాజకీయ నాయకులు అవకాశంగా భావిస్తూ అభ్యర్థులు విజయం సాధించేందుకు మల్ల గుల్లాలు పడుతున్నారు. పరిశ్రమలోని 3 వేలకు పైగా కార్మికులు పనిచేస్తుండగా ఇందులో 560 మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు. కాగా ఈ ఎన్నికలలో (టి ఆర్ ఎస్ కె వి)తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం యూనియన్ నుంచి బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకుడు బిబినగర్ మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన గాదె నరేందర్ రెడ్డి బరిలో నిలువగా (బి ఎం ఎస్) భారత్ మజ్దూర్ సంగ్ యూనియన్ నుంచి మండలంలోని బట్టు గూడెం గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అంబటి తరుణ్ రెడ్డి పోటీలో ఉన్నారు. ఈనెల 18న జరిగే ఎన్నికలకు గాను అభ్యర్థులు గాదె నరేందర్ రెడ్డికి ట్రాక్టర్ గుర్తు, అంబటి తరుణ్ రెడ్డికి కాగడ గుర్తును కార్మిక ఎన్నికల అధికారులు కేటాయించారు. దీంతో అభ్యర్థులు ప్రచారంలో తలా మునకలై నువ్వా, నేనా అన్న రీతిలో పోటీకి తలపడుతున్నారు. కార్మికులను మభ్యపెట్టుకునే పనిలో పడుతూ ఎక్కడికక్కడ క్యాంపులు నిర్వహిస్తూ ఖర్చుకు సైతం వెనుకాడటం లేదు. పరిశ్రమలోని ఐ ఎన్ యు టి సి యూనియన్ కార్మిక నాయకులు విడిపోయి పోటీలో ఉన్న అభ్యర్థులకు అటు, ఇటుగా మద్దతు తెలుపుతుండగా హెచ్ఎంఎస్, సిఐటియు యూనియన్ కార్మిక నాయకులు తరుణ్ రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారు.

తరుణ్ రెడ్డి కార్మిక సంఘం ఎన్నికల్లో మొదటిసారిగా పోటీ చేస్తుండగా నరేందర్ రెడ్డి గతంలో ఐదు సార్లు ఎన్నికల్లో పోటీ చేయగా మూడు ఎన్నికల్లో విజయం సాధించారు. అలాగే సర్పంచ్ గా ప్రధాన పార్టీలో జిల్లా నాయకుడిగా పనిచేసిన అనుభవం గతంలో కార్మికులకు విషయంలో అగ్రిమెంట్లు చేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికుల సమస్యల పట్ల పూర్తిస్థాయిలో అనుభవం కలిగి ఉండడంతో సీనియార్టీ కలిగి ఉన్న కార్మికులంతా నరేందర్ రెడ్డి వైపే మొగ్గు చూపుతుండగా యువ నాయకుడైన తరుణ్ రెడ్డి మొదటిసారిగా పరిశ్రమలో పోటీ చేస్తుండడం, రాజకీయ పరంగా ఇప్పుడే ఎదుగుతుండడం, కార్మికుల సమస్యల పట్ల అనుభవం లేకపోవడం పై కార్మికులు సమాలోచనలో పడ్డారు. యువ నాయకుడైన తరుణ్ రెడ్డి కి బిజెపి వైపు నుంచి కూడా పూర్తిస్థాయిలో స్థానిక ప్రధాన నాయకుల నుంచి పూర్తిస్థాయి మద్దతు లేకపోవడం పట్ల కార్మికులు ఆలోచనలో పడ్డారు. బిఎంఎస్ 2007లో చేసిన ఏకైక అగ్రిమెంట్ ని కూడా పూర్తిస్థాయిలో చేయలేకపోవడంతో అప్పుడు కార్మికులు యాజమాన్యం పై తిరుగుబాటు చేసి రోడ్డెక్కారు. ఈ క్రమంలో అనుభవం లేని తరుణ్ రెడ్డి కార్మికులకు పూర్తిస్థాయి న్యాయం చేయగలరా అనే వాదన వినిపిస్తుంది. కాగా నరేందర్ రెడ్డి గతంలో బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన అనుభవం, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో అన్ని గ్రామాల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. పరిశ్రమ ఎన్నికల ఫలితాలు రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై ప్రభావం చూపనుండడంతో బిఆర్ఎస్ పార్టీ సైతం పరిశ్రమయనికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 20 సంవత్సరాలకు పైగా హిందుస్థాన్ పరిశ్రమ కార్మికుల సమస్యల పట్ల అనుభవం కలిగి ఉండి పూర్తిస్థాయిలో అగ్రిమెంట్ చేసిన నరేందర్ రెడ్డి 2024 కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొంది కార్మిక సంఘం రూలింగ్ అధ్యక్షుడిగా కొనసాగుతూ వచ్చారు. ఈసారి ఎన్నికల్లో మార్పు జరగాలని కోరుకుంటున్నా కార్మికులు తరుణ్ రెడ్డి వైపు మొగ్గు చూపుతుండగా కార్మికుల్లో సీనియర్లు ఒకవైపు జూనియర్స్ ఒకవైపు అన్నట్టుగా హిందుస్థాన్ పరిశ్రమ ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. కాని నియోజకవర్గ స్థాయిలో ఇంత ప్రాధాన్యతను సంచరించుకున్న హిందుస్థాన్ పరిశ్రమ కార్మిక ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ ఎన్ యు టి సి నుంచి గతంలో పోటీ చేసిన చాంద్ ఖాన్ వరుస విజయాలు సాధించి హఠాత్తుగా ఈ ఎన్నికలకు గుడ్ బాయ్ చెప్పడం తదనాంతరం ఐ ఎన్ టి యు సి నుంచి మరో అభ్యర్థి పోటీలో నిలవడ లేకపోవడం పై కాంగ్రెస్ లో పలు భిన్న స్వరాలు వినిపిస్తుండగా కార్యకర్తలు నిరుత్సాహానికి లోనవుతున్నారు. ఎన్నికల్లో గెలుపు మాది అంటే మాదే అన్నట్టు సవాళ్లు విసురుకుంటున్న అభ్యర్థుల జాతకం ఈనెల 18న తేదీ తేలి పోనుంది.



# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):** ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చివ్వెంల మండలంలోని గుంపుల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్ తో కలిసి లబ్ధిదారులు షేక్ పర్వీన్ బేగం అబ్దుల్ హమీద్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. ప్రతి ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతుంద న్నారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ట రాజశేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగయ్య, కిన్నెర శ్రీను, పిట్ట సైదిరెడ్డి, తండర్పల్లి వీరయ్య, మండల కాంగ్రెస్ నాయకులు దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, తిరుమలగిరి సర్పంచ్ నాగయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీ





**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం అర్ధరాత్రి పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీ జరిగింది. పట్టణ కేంద్రంలో క్రాంతి మొబైల్ షాప్ ఎదురుగా పార్కింగ్ చేసిన షేక్ మగ్బూల్ కి చెందిన టివిఎస్ 05 ఎఫ్ఎన్ 1709 ద్విచక్ర వాహనం గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వాహనదారులుగా నటిస్తూ సుమారు గంటసేపు వరకు అటూ ఇటూ తిరుగుతూ పార్కింగ్ చేసిన వాహనాన్ని దొంగిలించారు. దుండగులు కొండమల్లేపల్లి పట్టణ నడిబొడ్డున చుట్టూ సిసి కెమెరాలు ఉన్నకూడా తెగించి పార్కింగ్ చేసి ఉన్న వాహనాన్ని దొంగిలించారు. ద్విచక్ర వాహన యజమాని షేక్ మగ్బూల్ ఉదయం ఐదు గంటలకు తన వాహనం కోసం వచ్చి చూడగా అప్పటికే తన ద్విచక్ర వాహనాన్ని ఎవరో ఎత్తుకెళ్లారు. వెంటనే తన బంధువులకు స్నేహితులకు సమాచారం ఇవ్వగానే వారు వెంటనే వచ్చి వాహనం కోసం వెతికారు. ఎంత వెతికినా తన ద్విచక్ర వాహనం దొరకలేదు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేశారు. ద్విచక్ర వాహన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ద్విచక్ర వాహన దొంగలను పట్టుకొని చట్ట పరంగా శిక్షిస్తామన్నారు. గత కొద్ది రోజులుగా ద్విచక్ర వాహన దొంగతనాల కేసులు ఎక్కువ అవుతున్నాయని రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా ద్విచక్ర వాహనాలు దొంగతనాలు జరగడం ఆశ్చర్యకరమన్నారు. దొంగతనాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. దొంగతనా లకు పాల్పడేవారు బయటివారా కారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నమన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# కో ఆప్షన్ సభ్యుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు కో ఆప్షన్ సభ్యుల పోస్టులకు దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చెన్న బోయిన నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ పురపాలక చట్టం ప్రకారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు. వారిలో ఇద్దరు మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక అనుభవం ఇద్దరు,సభ్యులు అందులో మహిళా సభ్యులు అయి ఉండాలి, మరియు ఇద్దరు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన వారై ఉండాలన్నారు. ఈ రెండు కేటగిరీలకు సంబంధించి ఒక మహిళా సభ్యులు ఖచ్చితంగా ఉండాల్సి ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మున్సిపాలిటీ పరిధిలో ఓటరు అయి ఉండాలని, 21 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ప్రత్యేక పరిజ్ఞానం కేటగిరికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గతంలో మున్సిపల్ చైర్మన్,వార్డు కౌన్సిలర్, పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు లేదా అడ్వకేట్ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంఘాల్లో ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ చేసిన వారు అర్హులన్నారు. అల్ప సంఖ్యాక వర్గాలకు సంబంధించి ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధం,పార్శీ మతాలకు చెందిన వారై ఉండాలన్నారు. వీరు సైతం మున్సిపాలిటీ పరిధిలో ఓటరై ఉండి 21 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి దరఖాస్తు ఫారంతో పాటు అర్హతలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జతపరిచి కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు.



# మునగాల పోలీసుల వినూత్న ఆలోచన

## గేదెల కొమ్ములకు రేడియం సిక్కర్లు

**మునగాల, ఏప్రిల్ 10(జనంసాక్షి):** పశువుల వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు అరికట్టడాని వినూత్నంగా కార్యక్రమం చేపట్టామని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. వేసవిలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానికులతో కలిసి మునగాల మండల కేంద్రంలో గేదెల కొమ్ములకు శుక్రవారం రెడ్ రేడియం స్టికర్స్ అంటించడం జరిగింది. జాతీయ రహదారి 65 పై వేసవికాలంలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో కృషి చేస్తున్నామని తెలిపారు. పశువుల వల్ల రాత్రిళ్ళు అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని, వీటి నివారణకోసం చర్యలు తీసుకునే ఉద్దేశంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. రైతులు వారి పశువులకు రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని, రాత్రివేళ పశువులని వదలకూడదని పశువుల యజమానులను హెచ్చరించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ రోడ్డు దాటకూడదని, తప్పుడు మార్గంలో వ్యవసాయ పనులకు వెళ్లే వాహనాలను నడపకూడదని సూచించారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, స్థానిక ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, జాతీయ రహదారుల అధికారులు, స్థానిక అధికారులు, పెద్దలు, పౌరులు పాల్గొన్నారు.

# హోమియోపతితోనే సంపూర్ణ ఆరోగ్యం

# సర్పంచ్ సర్నాల నాగరాజు

### కనేకల్‌లో ప్రపంచ హోమియోపతి దినోత్సవం

### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**మాడుగులపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని మాడుగులపల్లి మండలం కనేకల్ గ్రామంలో శుక్రవారం ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సర్నాల నాగరాజు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని వైద్య విధానంగా హోమియోపతికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అనంతరం డాక్టర్ చందన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు హోమియోపతి ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా నయం చేసుకోవచ్చో ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కొడదాల సైదులు, గాలెంక వంశీ, గణేష్, మనోజ్, నవీన్, సైదులు, వీరేందర్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బట్టు మహేందర్‌కు ఎమ్మెల్యే అండ ఆసుపత్రిలో పరామర్శ వైద్య ఖర్చులు భరిస్తానని భరోసా



భువనగిరి 22వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మహేందర్ అనారోగ్యానికి గురవడంతో ఆయనను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన మహేందర్ ఘట్‌కేసర్‌లోని నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే ఆసుపత్రికి వెళ్లి మహేందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బట్టు మహేందర్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన వైద్య ఖర్చులను కూడా తానే భరిస్తానని భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. మహేందర్ త్వరగా కోలుకోవాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు కుక్కదువు సోమయ్య, షఫీక్ అహ్మద్, బేండే లాలరాజ్, ఈరపాక నర్సింహా, సయ్యద్ ముల్తానిష్, బిక్షపతి, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి గేదెల పెంపకానికి దరఖాస్తుల స్వీకరణ



**నూతనకల్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)** వార్షిక ప్రణాళిక లలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను 2 పాడి గేదెల పెంపకమునకు ఎస్సీ వర్గానికి చెందిన యువతి యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఎంపీడీవో సునీత తెలిపారు కుల, ఆదాయ ధ్రువీకరణ, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుపుస్తకం సంబంధిత పత్రాలతో మీసేవ ద్వారా ఆన్లైన్ చేసుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల16వ తారీకు లోపు సమర్పించాలని వారు తెలిపారు ఈ అవకాశాన్ని ఎస్సీ ఉపకులాల వారు సద్వినియోగించుకోవాలని కోరారు.

# రామన్నపేట నియోజకవర్గం పునరుద్దరించాలి: అఖిలపక్ష పార్టీలు



**రామన్నపేట, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** గతంలో రద్దయిన రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలని, నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మండల అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్,సిపిఎం,బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగళాలో అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం మాట్లాడుతూ సుమారుగా 50 సంవత్సరాలు కొనసాగిన రామన్నపేట నియోజకవర్గం 2009వ సంవత్సరంలో రద్దు చేయడంతో 20 సంవత్సరాలు వెనక్కి పోవడం జరిగిందని మండల కేంద్రమైన రామన్నపేటలో డివిజనల్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు అన్ని కూడా అందుబాటులో ఉన్నాయని నియోజకవర్గ కావడానికి ఉన్న సదు పాయాలు ఇప్పటికే ఉన్నా యని అన్నారు. నియోజక వర్గాన్ని పునరుద్ధరించడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈ పోరాటంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మరో మహా పోరాటానికి గ్రామాల ప్రజలు సన్నద్ధం కావాలని త్వరలో పోరాట కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరా చారి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, టిఆర్ఎస్ మండల బత్తుల వెంకటేశం,బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ మజీద్, కార్యదర్శి యాదాసు యాదయ్య,జినుకల ప్రభాకర్,సాల్వేరు అశోక్, కూరెళ్ళ నర్సింహా చారి, ఎండీ జమీరొద్దీన్, గోదాసు పృధ్వి, నోముల చిరంజీవి, బొడ్డు సురేందర్, తిరుగుడు మల్లికార్జున్, ఎండీ రెహాన్, కందుల హనుమంతు, బోయిని ఆనంద్, బొడ్డు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రంను ప్రారంభించిన సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

**దేవరకొండ, ఏప్రిల్ 10(జనం సాక్షి ):**దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రంను శుక్రవారం సర్పంచ్ రాంసింగ్ నాయక్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. వేసవి కాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తికి తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు.రోడ్డున వెళ్లేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసమావేశంలో ఉప సర్పంచ్ లాలు నాయక్. పాలకవర్గ సభ్యులు లక్ష్మి ప్రశాంత్. సునీత బద్దు. పులిజాల సంతోష వెంకట్. కొర్ర కిషన్. వడిత్య స్నేహ వినోద్. పులిజాల నాగరాజు. మూడవత్ దాసు నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : దొంగతనం కేసులో నిందితుడిని బూర్గంపహాడ్ పోలీసులు శుక్రవారం అరెస్టుచేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని మోతే పట్టీనగర్ పంచాయతీ చింతకుంటకు చెందిన కుంజం లక్ష్మయ్య ఇంట్లో గత ఏడాది డిసెంబర్ లో దొంగతనం జరిగింది. అయితే దొంతనం చేసిన ఆంధ్రాలోని కుక్కునూరు మండలం ఉప్పేరకు చెందిన కుమ్మరపల్లి రాజేష్ను అరెస్టు చేసి రిమాండు తరలించినట్లు తెలిపారు. నిందితుడి నుంచి సెల్ఫోన్, దొంగతనం చేసిన పల్సర్ బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక, చైర్ పర్సన్ గా కొండా సైదమ్మ

**సమావేశంలో మాట్లాడుతున్న అంగన్వాడి టీచర్ వి ఊర్మిళాదేవి**

**పెన్ పహాడ్ ఏప్రిల్ 10 (జనంసాక్షి ) :**

మండల కేంద్రము లోని పెన్ పహాడ్ అంగన్వాడి కేంద్రం -3 లో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ సహాయ కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి)ని శుక్రవారం అంగన్వాడి కన్వీనర్ వి. ఊర్మిళ దేవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .కమిటీ చైర్ పర్సన్ గా కొండా సైదమ్మ సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా వీరమ్మ, మమత, యంగమాంబ, సుమలత, భవాని, వనజ, అక్షిత, రంగినేని లక్ష్మీకాంతారావు, కమిటి కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ వి ఊర్మిళాదేవి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ కొండ సైదమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని , అంగన్వాడి సేవలను లబ్ధిదారుల అభివృద్ధికి తోడ్పడతాయని అంగన్వాడి కేంద్రాన్ని ఉత్తమ అంగన్వాడి కేంద్రంగా గుర్తింపు తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వీరమ్మ, వివో ఏ చనగాని మమత, రిటైర్డ్ ఉద్యోగి రంగినేని లక్ష్మీకాంతరావు, గర్భిణీ స్త్రీలు వెంగమాంబ, సుమలత, భవాని, మోక్షిత,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



**మునగాల, ఏప్రిల్ 10(జనంసాక్షి):**

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ వైద్య శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలు ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని, ఉచితంగా బీపీ షుగర్, ఇతర వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందించేందుకు, అవసరమైన సదుపాయాలను సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తుందని, ముఖ్యంగా గ్రామాల్లో పల్లెలలో ఉన్న పేద ప్రజలు ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ఇకనుంచి ఎవ్వరు కూడా అలా ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందాలని, గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ వైద్యశాలలో అనుభవజ్ఞులైన డాక్టర్లు, అన్ని సదుపాయాలు ఉన్నాయని, కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా షుగర్ బిపి వివిధ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఇంతకుముందు బిపి షుగర్ ఉన్న పేషంట్లకు అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పచ్చిపాల అశ్విని, రేవూరి కళ్యాణి బాబు, కేశగాని కామేశ్వరి వెంకన్న, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆకుపాముల ఏ. ఎన్. ఎం, ఆశాకార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ క్షణమైనా సమ్మెతప్పదు - కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 10 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఐటీసీ యాజమాన్యం పరిష్కరించేందుకు కార్మిక సంఘాల నాయకులను చర్చలకు పిలవకపోతే ఏ క్షణమైనా సమ్మెబాట తప్పదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూ బ్పాషాలు హెచ్చరించారు. శుక్రవారం 16వ రోజుకు చేరిన దీక్షా శిబిరంలో కందాల వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, రూప కల్యాణ్, వల్లోజి కమల, వర్కా సుజాతలు పాల్గొనగా ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఆర్.మధు సూదన్రెడ్డి, ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు సాయిబాబులు దీక్షా శిబిరం వద్దకు వచ్చి కాంట్రాక్టు కార్మికులకు మద్దతు పలికి వారి న్యాయమైన కోర్కెలు యాజమాన్యం తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఐటీసీపై ఉందని, రిలేదీక్షలు చేపట్టి 16 రోజులైనా ఐటీసీ యాజమాన్యం కార్మికులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘ నాయకులను చర్చలకు పిలిచి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఎప్పుడైనా... ఏ క్షణమైనా సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు ఆకిని సర్వేశ్వరరావు, మర్రి వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, బాబు, ప్లాంటేషన్ మహిళా కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఇస్లాం నగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**కనగల్లు, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

మండలంలోని ఇస్లాం నగర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వ నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అన్ని హంగులతో సకాలంలో పూర్తిచేసుకుని శుక్రవారం గృహప్రవేశ ముహూర్తానికి సిద్ధమై ఈ గృహప్రవేశాన్ని నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, 12వ వార్డు డివిజన్ కార్పొరేటర్ మామిడి కార్తీకులుగా ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటి లబ్ధిదారులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సభ్యులు కె రాజారెడ్డి, చర్ల గౌరారం సర్పంచ్ చిలక రాజు సునీత వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి నర్సిరెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, నవీన్, అహ్మద్, షబ్బీర్ సలీం, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంచందర్ నాయక్ జన్మదిన వేడుకలు



**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 10 :** మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ గారి జన్మదినం ఘనంగా జరిగింది. కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవి నాయక్, మాజీ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురబి రాంబాబు, ఆవుల సైదు, మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు, ఉప సర్పంచ్ జానపాటి యల్లయ్య, దారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ ఎన్నిక



**బీబీనగర్ (జనం సాక్షి ):**

బీబీనగర్ మండలం రావిపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎరసాని సాయికుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా తోటకూరి నర సింహ, ప్రధాన కార్యదర్శిగా భాను యాదవ్, యూత్ అధ్యక్షుడిగా బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ , ఉపసర్పంచ్ ఇంద్రియాల బిక్షపతి , వార్డ్ మెంబర్, అవుర్ల రమేష్ యాదవ్, నాయకులు అవుర్ల.పాండు ఇంద్రియాల శంకరయ్య బొల్లెపల్లి నరసింహ , నవీన్, శ్రీకాంత్ , నవీన్ పాల్గొన్నారు.

# చదువుకున్న బడిలోనే హెచ్ఎంగా బాధ్యతలు




❑పేదరికం నుండి ఉన్నత స్థాయికి
❑పట్టుదల వుండి చదువుకుంటే ఏదైనా సాధ్యమే
❑పేదరికం అడ్డుకాదు.. చదువే మన ఆయుధం

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** ఒకప్పుడు అదే ప్రభుత్వ పాఠశాల లో చదువు కున్న విద్యార్థి..ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు తరగతి గదులులలో అల్లరి చేస్తూ,బుద్దిగా కూర్చొని విద్యా బుద్దులు నేర్చుకొని ఇప్పుడు అదే ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులుగా ఉద్యోగం నియామకం పొందారు. నేడు అదే ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం అని నిరూపించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.పూర్తి వివరాల లోకి వెళ్తే... ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయాపాలెం గ్రామానికి చెందిన గుండమాల. శ్రీనివాసరావు తండ్రి వీరాస్వామి, తల్లి బాయమ్మ నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని బ్రతుకులు కాగా చదువు కూడా భారంగా మారింది. అయినప్పటికీ చదువు మీద వున్నా మమకారంతో చదువుని ఎక్కడ కూడా విరామం రాకుండా పట్టుదలతో కొనసాగించాడు.మొదటి సారిగా 2002 లో డీఎస్సీ పరీక్ష రాసి అప్పటి ఖమ్మం ఉమ్మడి జిల్లా సోషల్ సబ్జెక్టు 4 ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత కూసుమంచి మండలంలోని పెరికసింగారం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా జాయిన్ అయి 11 సంవత్సరాలు విధులు నిర్వహించి,బదిలీ పై ఈశ్వర మాదారం గ్రామం వెళ్లి అక్కడి పాఠశాలలో 12 సంవత్సరాలు విధులు నిర్వహించి అందరీ మన్ననలు పొందారు. ఆతర్వాత తాను పుట్టిన ఊరు విద్యార్థిగా జీవితం ప్రారంభించిన చోటే ప్రభుత్వ పాఠశాల లోనే,ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యాడు. కొన్నిరోజులు విధులు నిర్వహించిన తర్వాత (ఎఫ్ఎసి ) ప్రధానోపాధ్యాయులు నియమితులై ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.తన స్వగ్రామంలోనే ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తుండడము వల్ల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామ ప్రముఖులకు అనుసంధానంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పాఠశాల మౌళిక సదుపాయాల కల్పనకు తన వంతుగా కృషి చేస్తూ, తన వృత్తిని నిర్వహించడం జరుగుతుంది. దాతలను గుర్తించి, వారి సహకారంతో పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్, విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. అదే విధంగా పాఠశాల పూర్వ విద్యార్థుల సహాయంతో ఆడిటోరియం నిర్మించి బీ.ఆర్.అంబేద్కర్ పేరు నామ కారణం చేశారు.

**కుటుంబ నేపథ్యం:**
శ్రీనివాసరావుకు ఇద్దరూ కుమారులు పెద్ద పెద్ద కుమారుడు ఇంటర్ మీడియట్ సెకండ్ ఇయర్ కంప్లీట్ , రెండవ కుమారుడు 10వ తరగతి చదువు తున్నారు.భార్య ఆదిలక్ష్మి కూడా స్కూల్ అసిస్టెంట్ గా ఖమ్మం రూరల్ మండలంలోని జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్నారు.

**చాలా సంతోషంగా వుంది..**

**నాకూ బీ.ఆర్ అంబేద్కర్ ఆదర్శం..**
నేను విద్యాబుద్ధులు నేర్చుకున్న చోటనే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం చాలా సంతోషంగా వుంది. పుట్టిన ఊరికి చదువు కున్న బడికి సేవలు అందించడం చాలా ఆనందంగా వుంది. అదేవిధంగా నేటి యువత కూడా కష్టపడి ఇష్టపడి చదువు కుంటే ఏదైనా సాధించవచ్చు. బీ.ఆర్.అంబేద్కర్ జీవితం ఆదర్శంగా తీసుకోవడం వలనే నేను ఇస్థాయిలో వున్నాను.

**గుండమాల. శ్రీనివాసరావు.**
**ప్రధానోపాధ్యాయులు (ఎఫ్ఏసీ) ఎం.**
**వెంకటాయపాలెం.**
**జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాల.**



## పినపాక మండల కేంద్రంలో నూతన పోస్టల్ సబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్

**పినపాక, ఏప్రిల్ 10(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో గురువారం పోస్టల్ సబ్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐపిఓ రామ్మూర్తి హాజరుకాగా, స్థానిక సర్పంచ్ అలివేలు పోస్టల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో నూతన పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు పోస్టల్ సేవలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా వృద్ధులు, రైతులు, విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు, సేవింగ్స్ ఖాతాలు, మనీ ఆర్డర్ వంటి సేవలు సులభంగా అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పోస్టల్ సబ్ ఆఫీస్ ప్రారంభంతో పినపాక మండల ప్రజలకు సేవలు మరింత విస్తరించనున్నాయి.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**చింతలపాలెం (జనంసాక్షి)**



చింతలపాలెం మండలం, తమ్మవరం సెక్టర్ లోని అంగన్వాడి టీచర్లకు శుక్రవారం రోజున కోదాడలోని ప్రాజెక్ట్ ఆఫీసు లో స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం అంగన్వాడి సేవల ను మరింత మెరుగుపరచేందుకు తీసుకువచ్చిన సాంసంగ్ 5జి మొబైల్స్ ను టీచర్స్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మవరం సెక్టర్ సూపర్వైజర్ వీణ,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఫరీద్,అంగన్వాడి టీచర్లు పాల్గొనడం జరిగింది.

## వేసవిలో వడదెబ్బ పై ఉపాధి కూలీలకు అవగాహన

**నూతనకల్ ఏప్రిల్ 10(జనంసాక్షి)**



ఎండకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిహెచ్ఓ చరణ్ నాయక్ అవగాహన కల్పించారు. శుక్రవారం బిక్కుమళ్ళ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు అవగాహన కల్పించారు ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం11 గంటల లోపు సాయంత్రం 4గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉషోగ్రత పెరగడం,వణకు పుట్టడం,మగతగా ఉండడం, ఫిట్స్ రావడం, పాక్షికంగా అపస్మారక స్టితిలోకి వెళ్ళడం జరుగుతుంది అని వివరించారు తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలిఅని సూచించారు అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే,కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓఆరస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని సిహెచ్ఓ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ఉమ గీత ఫీల్డ్ అసిస్టెంట్ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జరిగే ఏఐకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ఏఐకేఎస్

**టేకులపల్లి, ఏప్రిల్ 10(జనంసాక్షి):** కొత్తగూడెం లో ఏప్రిల్ 23,24,25 తేదీల్లో జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఏఐకేఎస్ టేకులపల్లి మండల మహాసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్ని మూడు నల్లచట్టాలు చేశారన్నారు. ఏఐకేఎస్ 528 ప్రజా సంఘాలను ఐక్యం చేసి లక్షలాది మంది రైతులతో డిల్లీ లో చేసిన పోరాటాల ఫలితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. ఇది రైతులు సాధించిన గొప్ప విజయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకు వచ్చి రైతులు,పేదలపై భారాలు మోపుతుందన్నారు ఈ విద్యుత్ చట్టం వల్ల విద్యుత్ సబ్సిడీలు ఎత్తివేసే కుట్ర చేసిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఎన్నో సంవత్సరా లుగా రైతులు పోరాడుతున్న ప్రభుత్వం చట్టం చేయడం లేదని విమర్శిస్తున్నారు.అదే కార్పోరేట్ల ప్రయోజనాల కోసం అనేక కొత్త చట్టాలు చేస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై రాబోయే కాలంలో ఉద్యమాలు ఉధృతం చేయడం కోసం కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలో ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. టేకులపల్లి మండలం లో సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల మహాసభలోఏఐకేఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చింత రమేష్ బాబు,పూనెం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పూనెం రాంబాబు,దనసరి వీరస్వామి,కుంజ రామస్వామి,కుంజ రాఘువేంద్ర రావు,బిజ్జ కోటేశ్వరరావు,ఇర్ప నాగమ్మ,మూతి




పుల్లయ్య,జి.రాంచందర్,చింత రాంబాయి,వేప లక్ష్మణ స్వామి, దొడ్డ లక్ష్మి నారాయణ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఈసం నర్సింహారావు, బొల్లి ఎర్రయ్య,ఇర్ప నాగమ్మ, నాగలక్ష్మి,కంగల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా జక్కుల వీరయ్య ఘన విజయం

### అడ్వకేట్ల ఆధ్వర్యంలో గజమాలతో ఘన సన్మానం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ (ఉపాధ్యక్షులు) గా ఎన్నికైన జక్కుల వీరయ్యని బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ లో తోటి న్యాయ వాదులు ఆయనకు భారీ గజమాల వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జక్కుల వీరయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన న్యాయవాదులకు, పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి, బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యుల మధ్య సమన్వయం పెంచేలా ప్రణాళికలు రూపొంది స్తామని, జూనియర్ న్యాయ వాదులకు అండగా ఉంటానని



తెలిపారు. బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు, న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని వీరయ్యకి మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొణతం శ్రీనివాస్ రెడ్డి, నగేష్ రాథోడ్, పల్లి అలెగ్జాండర్, కుక్కడపు సైదులు, గురుమూర్తి, నారాయణ రెడ్డి, విజయదుర్గ, పండ్ల నాగరాజు, ఉదారి యాదగిరి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, శృతి, పెండెం సాయి, కందుల శంభిరెడ్డి, బ్రహ్మాచారి, చందు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండా సీఐటీయూ జెండా

**కోదాడ,(జనంసాక్షి):**
జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన వేతన అగ్రిమెంట్ పై యాజమాన్యంతో కార్మికులు చర్చలు నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు సిఐటియు అండగా ఉంటు అనునిత్యం వారి సమస్యల పరిష్కారం కోసం అనేకఉద్యమాలు నిర్వహిస్తుందని వారన్నారు. పట్టణంలో కూరగాయల మార్కెట్లో పనిచేస్తున్న హ మాలి కార్మికులు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ అగ్రిమెంటు నిర్వహించుకుంటారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పనిచేస్తున్న మార్కెట్లో ఎగుమతి దిగుమతి



రేట్లు పెంచుకుంటారని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను సవరింపు చేస్తూ కార్పొరేట్ శక్తులకు పార్లమెంటులో అనుకూలంగా చట్ట సవరణ చేస్తూ కార్మికులపై అనేక భారాలు మోపుతున్నారని వారన్నారు . దేశంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక లోకం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం చర్చల్లో పెరిగిన వేతనాల సవరణ పట్టికను యాజమాన్యానికి అందించడం జరిగిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యాజమాన్యం షేక్ బాష్మియా, రామయ్య, గిరి, రమేష్, యూనియన్ అధ్యక్షులు బి శ్రీనివాస్, మేస్త్రి శారద రెడ్డి, సత్తిరెడ్డి, వెంకన్న, ఏసోబు, తిరపయ్య, వీరబాబు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### *ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి*

**సూర్యాపేట(జనంసాక్షి):**
రైతుల మేలు కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.శుక్రవారం వల్లభాపురం, గుంపుల, ఉండ్రుగొండ గ్రామాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు.రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చివ్వెంల తహసీల్దార్ చంద్రశేఖర్,ఆయా గ్రామాల సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, నాయకులు,ఏపీఎం వెంకయ్య, సీసీలు సైదులు, చందు,మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి,సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్ గౌడ్, బానోతు వెంకటి, రాజశేఖర్ రెడ్డి,చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా, వివోఏలు షాహిని, ఉమా,ఆయా గ్రామాల ఐకేపీ సిబ్బంది ఇందిరా రెడ్డి,మహేశ్వరమ్మ, లక్ష్మమ్మ,ఎల్లమ్మ, కె.ఎల్లమ్మ భద్రమ్మ,చంద్రకళ, రేణుక,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





### ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తున్న

## సత్తుపల్లి ఆర్టీసీ సేవలు అభినందనీయం

- ○కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్
- ○కల్లూరు దాతల సహకారం తో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ హర్షణీయం
- ○ఏఎంసీ చైర్పర్సన్ భాగం. నీరజ ప్రభాకర్ చౌదరి



**కల్లూరు ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
కల్లూరు బస్టాండులో ప్రతి వేసవిలో ప్రయాణికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ గురిజాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభి నందనీయమని, కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు. శుక్రవారం కల్లూరు బస్టాండులో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్. కల్లూరు మున్సిపాలిటీ లోని విద్యానగర్ కాలనీకి చెందిన బొగ్గుల బస్విరెడ్డి 80వ పుట్టినరోజు సందర్భంగా వారి కుమారులు బొగ్గుల కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసిన మజ్జిగ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న సత్తుపల్లి డిపో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యతనీస్తున్న డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కల్లూరు మండల పరిధిలోని దాతల దాతృత్వం మరువలేనిది అని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. అందరి సహాయ సహకారాలతో సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు నిరంతరం కూలింగ్ మినరల్ వాటర్ ప్రయాణికులకు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. మజ్జిగ పంపిణీ మొదటి రోజు తన దాతృత్వంతో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ మజ్జిగ ప్యాకెట్లను వితరణగా అందించిన దాత బసివి రెడ్డిని శాలువాతోఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, ఏఎంసీ చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మున్సిపాలిటీ మేనేజర్ నందిచెట్టి నాగేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్లు ఖమ్మం పాటి రాధా వీరస్వామి, ఉబ్బన రాంబాబు, యాసా నాగమణి శ్రీకాంత్, డి నరసింహారావు, జంగం నరసింహారావు,కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, హ్యూమన్ రైట్స్ నాయకురాలు ఎనుముల రుక్మిణి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి- తహసీల్దార్ సరిత

మునగాల, ఏప్రిల్ 10(జనంసాక్షి):
రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తాలు చెత్త లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని మునగాల తహసీల్దార్ సరిత అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి, వెంకట్రామాపురం గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని, పిపిసి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, మండల వ్యవసాయాధికారి బుంగా రాజు, సంఘం అఫీషియల్ పర్సన్ ఇంఛార్జ్, తాడ్వాయి గ్రామ సర్పంచ్, సొసైటీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలి

కోదాడ( జనం సాక్షి):
ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులు, కమిషన్ దారులు అనుసరిస్తున్న సిండికేట్ విధానం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే అరికట్టి రైతులకు మేలు చేయాలని కోరుతూ వివిధ రాజకీయ ప్రజా ప్రతినిధులు కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. రైస్ యాజమాన్యాలు 70 కిలోల బస్తాకు కిలో తరుగు పేరుతో, టన్నుకు 5 కిలోల చొప్పున నికర బరువులో తగ్గిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు బస్తాకు రెండున్నర కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎంటీ, చింట్లు వంటి సన్న రకాలను మద్దతు ధర కంటే రూ. 200 నుండి 300 తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, దీనిపై మిల్లర్లు, వ్యాపారులతో తక్షణమే సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలను నివారించి రైతులకు న్యాయం చేయాలన్నారు. స్పందించిన ఆర్డిఓ సోమవారం రోజున రైతులు, కమిషన్ ఏజెంట్లు, ధాన్యం వ్యాపారుస్తులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, నరసింహారావు, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా..

### - ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తహసీల్దార్‌కు వినతి

**భద్రాచలం ఏప్రిల్ 10 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వివిధ ప్రెస్ క్లబ్‌లు ఏకమయ్యాయి. పట్టణంలో రిజిస్టర్ అయిన అన్ని ప్రెస్ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సమావేశమై, జర్నలిస్టులందరికీ ఉమ్మడిగా ఒక ప్రెస్ క్లబ్ భవనం, మీటింగ్ హాల్ అవసరమని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు తమ వృత్తిపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన వేదిక లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ.. ప్రెస్ క్లబ్ కోసం తగిన



ప్రభుత్వ స్థలం కేటాయింపుపై సాధ్యమైనంత త్వరలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోటు రంగారావుకు ఎన్ఐఏ నోటీసులపై ఖండన

**ఖమ్మం, ఏప్రిల్ 10, (జనంసాక్షి) :**
సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావుకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడాన్ని ఖమ్మం జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు జిల్లా నాయకుడు నామాల ఆజాద్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ఎన్ఐఏ నోటీసులు ఇవ్వడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, పోడు భూముల పోరాటాలు, ఇతర సామాజిక ఉద్యమాల్లో పోటు రంగారావు



కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజా నాయకులపై ఇలాంటి నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు. కేంద్ర సంస్థలను వినియోగించి ప్రజా ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నిస్తే, ప్రజల్లో ఆగ్రహం మరింత పెరుగుతుందని హెచ్చరించారు. గతంలో రైతుల ఉద్యమాలు, మేధావులు, విద్యార్థి నాయకులపై కేసులు నమోదు చేసినట్లే, ఇప్పుడు ప్రజా నాయకులను లక్ష్యంగా చేసుకోవడం కూడా అదే ధోరణి భాగమని ఆయన విమర్శించారు. పోటు రంగారావుకు జారీ చేసిన ఎన్ఐఏ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కేంద్ర ప్రభుత్వ అణచివేత చర్యలకు వ్యతిరేకంగా విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపడతామని నామాల ఆజాద్ హెచ్చరించారు.



## సోనం సీడ్స్ ఆధ్వర్యంలో

# రైతు అవగాహన సదస్సు

**వలిగొండ, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో రైతుల కోసం సోనం సీడ్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. నూతన వంగడాల పై రైతులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సోనం సీడ్స్ కంపెనీ వాళ్ళు సూచించారు. ఈ సందర్భంగా దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దంతూరి శంకరయ్య అతని వ్యవసాయ పొలంలో రెండు ఎకరాలు సోనం సీడ్స్ 111 అనే రకము సాగు చేసి మంచి ఫలితాలు సాధించే సాధించాడు పంటలో ఒక్కొక్క కంకిలో సుమారు 350 నుంచి 400 గింజల వరకు ఉన్నాయని ఎకరానికి 35 నుంచి 40 క్వింటాలు వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు విశ్వాసం వ్యక్తం చేశారు. విజయాన్ని గుర్తించి కంపెనీ ప్రతినిధులు ఏ ఎస్ ఎం సురేష్ ఆధ్వర్యంలో అతని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 నుంచి 120 మంది రైతులు కొత్త వంగడాలు పై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ట్రేడర్స్ వలిగొండ డీలర్ వినోద్ గౌడ్, కంపెనీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మధిర స్మశాన వాటికను సందర్శించిన మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత

**మధిర, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**
డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఆదేశాలతో మహాప్రస్థానం అత్యాధునిక నిర్మాణం కోసం హిందూ స్మశాన వాటికను మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత శుక్రవారం సందర్శించారు. మధిర లో హిందూ స్మశాన వాటికను అన్నీ సౌకర్యాలు తో ఆదునీకరించడానికి కావలసిన స్థలము, దానిలో ఉండాల్సిన సౌకర్యాలు ఏర్పాటు కోసం ఆఇ నరేష్ రెడ్డి, కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసిహిందూ స్మశాన వాటికను పరిశీలించారు. ఈ స్మశాన వాటికలో ఉన్న నిర్మాణాలు, ఆక్రమణకు గురైన స్థలాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. అత్యాధునిక వసతులతో హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో వెంటనే చైర్మన్ సుజాత అధికారులతో కలిసి స్మశాన వాటిక స్థలాన్ని మొత్తం కలియతిరిగారు. వినూత్న రీతిలో అనేక రకాల సౌకర్యాలతో ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో నిర్మించాలనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరిక మేరకు స్థల పరిశీలన చేశారు. ఈ సౌకర్యాలకు అనుగుణంగా త్వరలోనే తగు రీతిలో ఏర్పాట్లు చేయటానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**పినపాక, ఏప్రిల్ 10(జనం సాక్షి):**
పినపాక మండల పరిధిలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ గ్రామ సర్పంచ్ అలివేలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ప్రారంభించారు. ఈ ససందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని న్యాయమైన ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం ద్వారా త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ అలివేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు నీళ్లు అందించడమే మా లక్ష్యం

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 25 వార్డు కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మిషన్ భగీరథ పథకం ప్రారంభించిన రోజు నుండి ఈరోజు వరకు కూడా నీళ్లు రాని గడపలకు నీళ్లు వచ్చే విధంగా చూడటానికి గడపగడపకు నీళ్లు రావాలనే సదుద్దేశంతో మహత్తర ప్రయత్నం కార్యరూపం దాల్చే విధంగా కృషి చేస్తున్నామని 25 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. మూడో వార్డు కౌన్సిలర్, 25 వార్డు కోఆర్డినేటర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ తో కలసి శుక్రవారం 25వ వార్డ్ సీతారాం నగర్ లో జరుగుతున్న మిషన్ భగీరథ లీకేజ్ పనులను దగ్గర నుండి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసిన దగ్గర నుండి సీతారామ నగర్ లో 25వార్డ్ లో దాదాపు 70 శాతం ఇళ్లకు నీళ్లు రాకపోవడం వలన ప్రతి సంవత్సరం వేసవిలో నీళ్ల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని ముందే గ్రహించి, రాబోయే రోజుల్లో వేసవి సందర్భంగా మంచి నీళ్ల కొరత రావద్దు అనే ఉద్దేశ్యం తో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ సహకారంతో మిషన్ భగీరథ కు సంబంధించిన పైప్ లీకేజీలను గత వారం రోజులు గా గడపగడపకు రిపేర్ చెపించడం జరుగుతుందనీ, ఈ ప్రయత్నంతో 25వ వార్డు సీతారాంనగర్ తో పాటు హుజూర్ నగర్ లో ప్రతి గడపకు నీళ్లు వచ్చే విధంగా చూడాలనేదే తమ లక్ష్యమని, దాని కోసం హుజూర్ నగర్ లో అన్ని వార్డ్ లలో ట్రాక్టర్ బ్రేకర్ ద్వారా నీళు రానీ గడపల దగ్గర గుంటలు తీసి రిపేర్ చేయించడం జరుగుతుందని, అన్ని వార్డ్ లలో ప్రతి ఇంటికి నీళ్లు వచ్చే విధంగా చుస్తామని, ప్రజల మౌలిక సదుపాయాలైన నీళ్లు, డ్రైనేజ్, సీసీ రోడ్లు, విద్యుత్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లావుల వీరయ్య, రజాక్ బాబా, ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్, మామిడి మరియన్న, పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: సర్పంచ్



**పినపాక, ఏప్రిల్ 10(జనంసాక్షి):**
పినపాక మండలం సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సర్పంచ్ సనప అనిత సూచించారు. శుక్రవారం ఆమె పాఠశాలను సందర్శించి భోజన మెనూను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని సౌకర్యాలపై హెడ్మాస్టర్ మోతిలాల్, ఉపాధ్యాయురాలు పద్మతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువుకు అనుకూల వాతావరణం కల్పించడంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. నాణ్యమైన భోజనం అందించటం పైన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో రుక్మారావుకు ఘన సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి) :**
టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ లను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా



టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు విద్యార్థుల సంక్షేమం, సామాజిక సేవలో విశేష కృషి చేసి, ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆయన సేవలు యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. జైపాల్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో నిరంతరం పోరాడుతూ సంఘ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వం ఉద్యోగుల్లో ఐక్యత, నమ్మకాన్ని పెంపొందించింది అని ప్రశంసించారు. ఇలాంటి ప్రతిభావంతులైన నాయకులను సన్మానించడం ద్వారా సంఘం మరింత బలపడుతుందని, వారి సేవలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి విజయ్ కుమార్, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, టీఎన్జీవోస్ మహిళా విభాగం చైర్‌పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, కోనార్, శ్రీధర్ సింగ్, కోడి లింగయ్య, వెక్కిరాల శ్రీనివాస్, మల్లోజు వెంకన్న, పొట్టపెంజర రామయ్య, డి ఆర్ డి ఏ.లక్ష్మణరావు, కెవి.రమణ, రవికుమార్, తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, ఎర్ర రమేష్, బెజ్జంకి ప్రభాకర చారి, మెట్టు వీరన్న, దిలీప్ కుమార్, విజయ్, అజ్మత్ బేగ్, గఫూర్, లింగం సురేష్ తదితరులు పాల్గొని సన్మానితులకు అభినందనలు తెలిపారు.

# మేళ్లచెరువులో 150 ఎకరాల భూదాన భూమి అన్యాక్రాంతంపై హుజూర్ నగర్ కోర్టు నోటీసులు జారీ

○మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ హుజూర్ నగర్ వద్ద ఫిర్యాదు చేసిన స్థానిక న్యాయవాది కమతం నాగార్జున



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** నియోజకవర్గంలోని మేళ్లచెరువు రెవిన్యూ సర్వేనెంబర్ 1057లో 150 ఎకరాల పేదలకు చెందిన భూధాన్ భూమిని మైహోమ్ సిమెంట్ పరిశ్రమ, కీర్తి సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు అక్రమంగా ఆక్రమించి, అక్రమనిర్మాణాలు చేపడు తున్నారని, వారికి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, ప్రభుత్వ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక న్యాయవాది కమతం నాగార్జున మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద ఎదుట ఇటీవల ఫిర్యాదు చేశారు. భూదాన్ బోర్డ్ సెక్రటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూర్యాపేట, ఆర్డీవో హుజూర్ నగర్, తాసిల్దార్ మేళచెరువు, పంచాయతీ కార్యదర్శి, మేళ్లచెరువు, జిల్లా పంచాయతీ అధికారి సూర్యాపేట, ఎస్సై మేళ్లచెరువు, జిల్లా ఎస్పీ సూర్యాపేట, కీర్తి సిమెంట్స్, మై హోమ్ సిమెంట్స్ ఎండి లతో కలిపి మొత్తం 11 మంది పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శుక్రవారం న్యాయవాది కమతం నాగార్జున మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా 150 ఎకరాల భూదాన్ భూములను సిమెంట్ కంపెనీలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి ఆక్రమణలకు ప్రభుత్వ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గతంలోని హుజూర్ నగర్ కోర్టులో ఫిర్యాదు చేసినట్లు కమతం నాగార్జున తెలిపారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం నందు కేసు పెండింగ్లో ఉండటం వల్ల గతంలో కోర్టు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా హైకోర్టులో కేస్ పెండింగ్లో ఉండగా ఈ కోర్టు ఎటువంటి చర్యలు తీసుకోలేమని స్పష్టం చేసింది. ఇటీవల హైకోర్టు కేసులో తుది తీర్పు వెలువడటంతో, మరల భూదాన్ భూముల అన్యాక్రాంతం విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు మేళ్లచెరువులో 150 ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతం పై మరల స్థానిక న్యాయవాది హుజూర్ నగర్ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి వద్ద ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై వాదనలు విన్న సదరు సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతివాదులకు నోటిసులు జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 28వ తేదీన కోర్టుకు హాజరై తమ సమాధానం దాఖలు చేయాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు.

# భువనగిరి నుండి జిల్లా అదనపు కోర్టు తరలింపుపై ఆందోళన

## ఎమ్మెల్యేను కలిసి న్యాయవాదుల వినతి

భువనగిరి, ఏప్రిల్ 10 (జనంసాక్షి)
భువనగిరి పట్టణం నుండి జిల్లా అదనపు కోర్టును తరలించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కోర్టు తరలింపు అంశంపై ఎమ్మెల్యేకు వివరంగా తెలియజేసిన నిసంగి విద్యాసాగర్, కోర్టు మార్పుతో ప్రజలు, న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. భువనగిరిలోనే కోర్టును కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే కుంభం




అనిల్ కుమార్ రెడ్డి, ఈ అంశంపై సానుకూలంగా స్పందిస్తూ కోర్టు తరలింపును అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మేడబోయిన యాదగిరి, శారద, ఉడుతల సురేష్, పడాల శ్రీనివాస్, గోదా వెంకటేష్, బొమ్మ వెంకటేష్, బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# గార్లచెరువు అక్రమాలపై చర్యలు శూన్యం

○నోటీసులతోనే సరిపెడతారా? ○447 సర్వే నంబర్ అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు మరి బాధ్యుల మాటేమిటి?

○షోకాజ్ నోటీసులకే పరిమితమైన విచారణ ○ అధికారుల ఉదాసీనతపై సర్వత్రా విమర్శలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 10( జనంసాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామ పరిధిలోని గార్లచెరువు (సర్వే నంబర్ 447) భూముల కుంభకోణం జిల్లాలో పెను సంచలనం సృష్టించింది పత్రికా కథనాలకు స్పందించి అక్రమ పాస్‌బుక్కులను ఆన్‌లైన్ నుండి తొలగించిన అధికారులు, ఆ అక్రమాలకు పాల్పడిన సూత్రధారులు, పాత్రధారులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం మీనమేషాలు లెక్కించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతటి భారీ కుంభకోణం జరిగినా, కేవలం నోటీసులతోనే ప్రక్రియను ముగించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గార్లచెరువు శిఖం భూములను ప్రైవేటు వ్యక్తుల పరం చేయడంలో రెవెన్యూ విభాగంలోని కొందరు కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలడం, రికార్డులను డిలీట్ చేయడం ద్వారా తప్పు జరిగిందని అధికారికంగా ఖరారైంది. అయితే, తప్పు చేసినట్లు స్పష్టమైనా సరే, సంబంధిత అధికారులపై ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు (సస్పెన్షన్ లేదా క్రిమినల్ కేసులు) తీసుకోకపోవడం గమనార్హం. కేవలం వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చి కాలయాపన చేయడం అక్రమార్కులకు కొమ్ముకాయడమేనని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన




వారే కంచె చేను మేసిన చందంగా వ్యవహరించారు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన వారిపై, వాటిని ప్రోత్సహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, కేవలం శాఖాపరమైన నోటీసులతో చేతులు దులపుకోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ఈ భూ దోపిడీపై జిల్లా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని, బాధ్యులను సర్వీసు నుండి తొలగించి జైలుకు పంపాలని డిమాండ్ వినిపిస్తోంది. కేవలం నోటీసులకే పరిమితం కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ పోరాటం ఆగదని బాధితులు, స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి సారించి, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ ఆస్తిని కాజేయాలని చూసిన ఏ ఒక్కరినీ వదలకుండా కఠినంగా శిక్షించాలని చెరువుపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.





# అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ల స్థానం లో ఇంటి స్థలాలు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి - సిపిఐ డిమాండ్

**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 10 (జనంసాక్షి):** నారాయణపురం మండలంలోని కంకణాలగూడెం రెవిన్యూ పరిధిలో 164 సర్వే నెంబర్ లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూముల నిర్మాణాల స్థానంలో ఇండ్ల స్థలాలు లేని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం స్థలం పంపిణీ చేయాలని, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆ స్థలాన్ని సిపిఐ నాయకులు పరిశీలించడం జరిగింది. అనంతరం తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాలనే సంకల్పంతో అక్కడ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు పిల్లర్లు లేపి బేస్మెంట్ నిర్మాణం కూడా చేపట్టినారు కానీ, ప్రభుత్వం మారడం మూలంగా అక్కడ ఉన్న నిర్మాణాలు కూడా ఆగిపోవడం జరిగింది స్టీలు సిమెంటు అంతా కూడా ఆగం అయిపోయినది ప్రక్కనే మంచినీటి ట్యాంక్ సదుపాయం కొరకు ట్యాంక్ నిర్మాణం కూడా చేపట్టినారు అది ఉపయోగించక పోవడంతో శిథిలా వ్యవస్థకు చేరుకున్నది కావున ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మరియు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ రెవెన్యూ పరిధిలో గల ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, ఈద మల్లయ్య, పందుల యాదగిరి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, చిలువేరి అంజయ్య, సురపల్లి జనార్ధన్, గడ్డం యాది, చిలువేరు రమేష్, బత్తిని మల్లేష్ ,నోముల యాదయ్య ,వలిగొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జై మీమ్ జై భీమ్ నినాదాలతో

# అంబేద్కర్ ర్యాలీ ఘనంగా జరపాలి

## మైనార్టీలకు బర్రె జహంగీర్ పిలుపు

**భువనగిరి, ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని కుల, మత భేదాలకు అతీతంగా ఘనంగా నిర్వహించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న జరగనున్న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని పలు మసీదులను సందర్శించిన బర్రె జహంగీర్, నమాజ్ అనంతరం ముస్లిం మైనారిటీ సోదరులతో సమావేశమై ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 12న నిర్వహించనున్న మైనార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సూచించారు.అలాగే, ఏప్రిల్ 14న నిర్వహించనున్న అంబేద్కర్ ర్యాలీలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొని "జై మీమ్ ? జై భీమ్" నినాదాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో పెరుగుతున్న మతతత్వ వాదాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇలియాస్, ఎం.డి. ఖురానుద్దీన్ (కౌన్సిలర్), ఎస్కే బబ్లు, మైనార్టీ నాయకులు అనీఫ్ మైమన్, ఇక్బాల్ చౌదరి, ఎండి సుజాయిద్దీన్, షేక్ హమీద్ పాషా, గఫూర్ బాయ్, ఖాజాం అమీర్ బాయ్, బండార్ రవివర్ధన్, బీరప్ప నరసింహ (మాజీ కౌన్సిలర్), ఇటికల దేవేందర్, కుతాడి సురేష్, నాగారం శంకర్, మంద శివ, పులిగిల్ల బాలయ్య, ఐలాపురం బాబు, ఎండి భారీ, ఎండి అమానతుల్లా, ఎడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గుర్రంపోడు మండలంలో సందడి చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

## వరుస శుభకార్యాల్లో పాల్గొన్న పాండన్న.. నూతన వధూవరులకు ఆశీర్వాదం

**గుర్రంపోడు: ఏప్రిల్ 10 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ మరియు జన్మదిన వేడుకల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రముఖ నాయకులు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు ఫంక్షన్ హాల్‌లలో జరిగిన శుభకార్యాలకు ఆయన హాజరై నూతన వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించారు.వరుస శుభకార్యాల్లో పాల్గొన్న పాండన్నమొదటగా ధర్వేశిపురం గ్రామంలోని వేద ఫంక్షన్ హాల్-2 నందు బుడ్డారెడ్డి గూడెం నివాసి ఈరటి వెంకటేశం యాదవ్ - పద్మ దంపతుల కుమారుడు వినీత్ యాదవ్ - ప్రభావతిల వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం శివసాయి ఫంక్షన్ హాల్‌లో పోచంపల్లి నివాసి వరికుప్పల శ్రీనివాస్ - మనీషా దంపతుల కుమార్తె హారిక మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉపేందర్ ముదిరాజ్ - పూజల వివాహానికి హాజరై వధూవరులను దీవించారు. జూనుతల గ్రామ నివాసి గుర్రం సత్తయ్య ముదిరాజ్ - లక్ష్మమ్మ మరియు పోచంపల్లి నివాసి సత్యనారాయణ - మల్లమ్మల ఆహ్వానం మేరకు ఆయన ఈ వేడుకకు విచ్చేశారు.పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు.ఈ కార్యక్రమాల్లో పాండన్నతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సర్పంచులు సింగం బాలకృష్ణ యాదవ్, గుండెబోయిన కళావతి సత్యనారాయణ.ఉప సర్పంచులు: మర్రిపెద్ది పిచ్చమ్మ పృథ్వి రాజ్ రెడ్డి, గజ్జల శివారెడ్డి.మాజీ ప్రజాప్రతినిధులు: దిలీప్ కుమార్ రెడ్డి (మాజీ వైస్ ఎంపీపీ), తిరుగుడు లింగారెడ్డి, బద్రి యాదయ్య ముదిరాజ్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి (మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్).ముఖ్య నాయకులు నాగెండ్ల కృష్ణారెడ్డి, ఐతగోని పరమేష్ గౌడ్, శంకర్, కోడుమూరు వెంకటరెడ్డి, కునూరి సైదిరెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, అనుముల మురళి, షేక్ అబ్దుల్ కరీం, అలుగుబెల్లి ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు పరిశీలించిన సర్పంచ్ యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించేందుకు అంటువ్యాధు లను నివారించేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు 8,9,10 వార్డులలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. కొండమల్లేపల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం అయితే దోమల నివారణ ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. గ్రామంలోని మిగతా వార్డులలో కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోప్రారంభిస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమ దృష్టికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు బొడిగ శంకర్ గౌడ్, గంట మల్లేష్ యాదవ్, బిజిలి లింగం, వస్కుల శీను, అంబేద్కర్ వెంకటేష్, వివిధ వార్డుల ప్రజలు తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యం

- ○ దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్
- ○ రేషన్ కార్డు కలిగిన ఇంటి యాజమానికి జూన్ 02 తేది నాటి నుండి 5 లక్షల రూపాయల ప్రమాద భీమా పథకం ప్రారంభం
- ○ మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి)** పి.ఏ.పల్లి ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనపై మండల స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగడిపేట గ్రామ స్టేజ్ వద్ద 100 ఓల్టేజ్ ట్రాన్స్ఫరామ్ ను ప్రారంభించారు. పి.ఏ.పల్లి మండలానికి సంబంధించిన 25 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఒక్కొక్కరికి 100116/- రూపాయల చొప్పున స్వయంగా పంపిణీ చేశారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంలో భాగంగా టీజీఎస్ ఆర్‌టీసీ బస్సుల్లో మహిళలు 2.65 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేయడం గర్వకారణం అని,రాష్ట్రంలో ఈ పథకం ద్వారా దాదాపు ?10,000 కోట్ల ప్రయాణ భారం తగ్గి,అది నేరుగా కుటుంబాల పొదుపుగా మారింది అని అన్నారు. ఇంది రమ్మ ఇళ్ల పథకం పురోగతిని సమగ్రంగా పరిశీలించి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు మన ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.100 వోల్టేజ్ ట్రాన్స్ఫారం నూతన వసతులతో అంగడిపేట ప్రాంత ప్రజలకు విద్యుత్ సేవలు మరింత వేగంగా,నాణ్యంగా అందుతాయి. ప్రజా అవసరాలే ప్రా ధాన్యంగా మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అని, రాష్ట్ర ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జూన్ 12 వరకు 99 రోజులపాటు‘ ‘ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని తెలిపారు. వేసవి కాలానికి దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు. గ్రామ పంచాయతీ లో ఉన్న బడ్జెట్ అత్యవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి లకు, సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి ,తహసీల్దార్ జయశ్రీ ,అన్ని విభాగాల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో మొదలైన వరి కోతలు రైతన్నల్లో ఆనందం

○మండలంలోని 17గ్రామాల్లో 20వేల 120ఎకరాల్లో వరి సాగు.. ○1834ఎకరాల్లో మొక్కజొన్న.. ○ 90ఎకరాల్లో వేరుశనగ పంటను సాగుచేసిన రైతన్నలు..

**చిగురుమామిడి ఏప్రిల్10 (జనంసాక్షి):** మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో యాసంగిలో రైతులు సాగు చేసిన వరి పంటలు కోతకు రావడంతో రైతన్నల్లో సంతోషం వెల్లివిరుస్తుంది.మండలంలోని 17గ్రామాల్లో 20వేల 150ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు.నవంబర్,డిసెంబర్ నెలల్లో మొదలైన ఈ వరి పంటలు ఏప్రిల్,మే లో కోతకు వస్తున్నాయి.యాసంగిలో సాగునీరు లేకపోవడంతో కొంతమంది రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపారు.1834ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేయగా,కేవలం 90ఎకరాల్లో మాత్రమే వేరుశనగ పంటను సాగు చేశారు.సుందరగిరి,లంబాడి పల్లె,నవాబుపేట,ఉల్లంపల్లి తదితర గ్రామాల్లో సాగునీరు అందక చేతికి వచ్చిన వరి పంట పొలాలు చివరి దశలో ఎండిపోవడంతో రైతులు తల్లడిల్లిపోయారు.రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారుల కంట పడకముందే గ్రామాల్లో ముందస్తుగా ప్రభుత్వం తరఫున కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి ధైర్యం కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.రైతులకు వాతావరణం అనుకూలించడం,పంటలు కోతకు రావడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మరో వారం,పది రోజుల్లో వరి కోతలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యే పరిస్థితి ఉందని రైతులు తెలిపారు.రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.



# ఐకేపీ కేంద్రాల్లో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు..!

✧తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనతో రైతు ఇంట వెలుగులు ✧ సన్నాలకు బోనస్‌తో రైతులకు ‘ఆసరా’ ✧ రైతన్నకు అండగా రైతుకు భరోసా.. ✧ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి)** పి.ఏ.పల్లి మండలంలోని అంగడిపేట స్టేజీ మరియు పి.ఏ.పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పి.ఏ.పల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని,రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ మద్దిమడుగు ప్రభాకర్ , డిసిఓ పంత్యా నాయక్, అయూబ్ ఖాన్,తహసిల్దార్ జయశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి పాండు, సర్పంచులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, రమావత్ చిరంజీవి,మాజీ ప్రజా ప్రతినిధులు వంగాల ప్రతాపరెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి,పరమేష,తూటిపల్లి నాగేష్, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పాండు నాయక్, చంద్రారెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మోడల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష - 19న..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ మోడల్ పాఠశాలలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19 (ఆదివారం) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పరీక్ష సమయాలు క్రింది విధంగా ఉన్నాయి.6వ తరగతి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు,7వ తరగతి, 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఉంటాయన్నారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను 10 ఏప్రిల్ 2026 నుండి అధికారిక వెబ్‌సైట్ బివశ్రీజీనిణజీనిజీఎబ.ఇణణ.ణనీల.తిని నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులందరూ లింగాపూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ వద్ద హాల్ టికెట్ చూపించి పరీక్షకు హాజరు కావాలనీ పేర్కొన్నారు.పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయని, సమాధానాలను ఓఎంఆర్ షీట్లపై గుర్తించాలన్నారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి వస్తువులు మాత్రమే తీసుకురావాలనీ హాల్ టికెట్,ఎగ్జామ్ ప్యాడ్,బాల్ పెన్నులు,వాటర్ బాటిల్,ఇతర ఎటువంటి వస్తువులు పరీక్షా హాలులోకి అనుమతించబడవనీ ప్రిన్సిపాల్ పంబాల సదానందం కోరారు.

## విత్తనం నాటి, కలుపు తీసి పంట కోయడమే కాదు

### ఆ పంట "కొనుగోలు శక్తి"గాను మారింది మన తెలంగాణ ఆడబిడ్డలే...!

**- రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయం**

**- దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**



**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి)**
గుడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పనపై మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా పై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తాగునీటిని వృధా చేయకుండా, జాగ్రత్తగా నీటిని వినియోగించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న రెండు నెలలు అత్యంత కీలకమైనందున అప్పటి వరకు ఎక్కడా నీటి కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో 40 మంది కూలీలకు ఒక్క మెట్ ను నియమించుకోవాలని సూచించారు.ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాలి అని అభివృద్ధి పనులలో అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు.సెంటు భూమి లేకున్నా రేషన్ కార్డు ఉంటే చాలు ప్రమాద బీమా వర్తిస్తుందని ఆయన అన్నారు.రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని,సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని,క్వింటాలుకు రూ.2,389 మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం,రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని గతంలో మాదిరిగా తాళ్ల పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అండాలు,తహసీల్దార్ ధీవేన మధువాసిని,స్థానిక సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని పాదయాత్ర

### ముష్టిపల్లి నుంచి చెరువుగట్టు వరకు అభిమాని లింగస్వామి పాదయాత్ర ప్రారంభం



**నాంపల్లి,ఏప్రిల్ 10(జనంసాక్షి)**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లభించాలని కోరుకుంటూ ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు వినూత్న రీతిలో తమ మద్దతును తెలుపుతున్నారు. ఇందులో భాగంగా నాంపల్లి మండల పరిధిలో గల ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముష్టిపల్లి లింగస్వామి శుక్రవారం తన స్వగ్రామం నుండి ప్రముఖ శైవక్షేత్రమైన చెరువుగట్టు (జడల రామలింగేశ్వర స్వామి ఆలయం) వరకు పాదయాత్రను ప్రారంభించారు.లింగస్వామి ఈ పాదయాత్ర ముగింపులో చెరువుగట్టు చేరుకుని, మోకాళ్లపై గుట్ట ఎక్కి జడల రామలింగేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని అధిష్టానం మనసు మారాలని కోరుకుంటూ ఈ కఠినమైన మొక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికూటి శేఖర్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో చెల్లించుకోనున్నారు.ఘనంగా ప్రారంభమైన ముష్టిపల్లిలో జరిగినఈపాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకుల యాదయ్య, ఉపసర్పంచ్ ఈదయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముష్టిపల్లి సుధాకర్, నలగంటి సిద్ధార్థ, నలగంటి శ్రీకాంత్, కదారి ఈదయ్య, నల్లగాస్ ఈదయ్య, గుండెబోయిన వెంకటయ్య, దాసరి రాములు తదితర నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని లింగస్వామికి సంఘీభావం తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గతంలో అధిష్టానం హామీ ఇచ్చిందని, ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

## దీర్ఘకాల వ్యాధులకు హోమియోపతితో ప్రయోజనం

### ఆరోగ్య పరిరక్షణకు యోగా చేయాలి-డిఎంహెచ్ఓ డాక్టర్ పి.వెంకటరమణ




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
దీర్ఘకాలిక వ్యాధులు నయం కావడానికి హోమియోపతితో ప్రయోజనం ఉంటుందని డిఎంహెచ్ఓ డాక్టర్ పి.వెంకటరమణ అన్నారు.శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆరోగ్య వారంలో భాగంగా ఆయుష్ విభాగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి డే, యోగా, యోగా అవగాహన శిబిరంను నిర్వహించారు. ముందుగా డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యుయెల్ హానిమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి డిఎంహెచ్ఓ డాక్టర్ పి.వెంకటరమణ,డీసీహెచ్ జ్యోతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హోమియోపతి, యోగా రెండూ సమగ్ర ఆరోగ్య విధానాలని అన్నారు. ఇవి శరీరం, మనస్సు, ఆత్మ యొక్క సమతుల్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.హోమియోపతి ఔషధాలు వ్యాధిని లోతుగా నయం చేయడంలో సహాయపడితే,యోగాసనాలు, ప్రాణాయామం ఒత్తిడిని తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా నివారణకు దోహదపడతాయని తెలిపారు. ఇవి రెండూ జీవనశైలి వ్యాధులను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా చేయడం అవసరమని అన్నారు.నేటి అత్యాధునిక సాంకేతిక యుగంలో జీవన శైలిలో మార్పుల వలన భౌతిక శ్రమ తగ్గిపోవటం, మానసిక శ్రమ పెరగటం వలన మధుమేహం, రక్తపోటు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, ఆర్థరైటిస్ వంటి రుగ్మతల సోకే అవకాశం లేకుండా యుక్త వయస్సు నుండే యోగా సాధన చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ నడక అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ కృష్ణయ్య, జిల్లా ఆయుష్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ దుర్మిళ, డాక్టర్ విజయసారథి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శిరీష, డాక్టర్ విజయ్, యోగా బోధకులు నరేశ్, డిప్యూటీ డెమో సంజీవ్ రెడ్డి, కుమార్, ఉపేందర్, శంకర్, భూషణ్, సతీష్, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రైతులకు అందుబాటులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు



**పెన్ పహాడ్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :**
రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం, మండలంలో రైతులకు అందుబాటులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని అనంతారం, సింగారెడ్డి పాలెం, మహమ్మదాపురం, పెన్ పహాడ్ గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిఒ ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, పి ఐ సి ఆనంద్ లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 41 కిలోలకు మించకుండా 17శాతం తేమతో తూకం వేయాలని, కాటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ కాగానే 48 గంటల్లో రైతులకు వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిర్వాహకులు రైతులకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో అనిల్ కుమార్, మాజీ చైర్మన్ నా తల జానకిరామిరెడ్డి, సీఈఓ లు ఆలకుంట్ల సైదులు, సోమ్లా నాయక్, ఏఈఓ శ్రావణి, ఆయా గ్రామాల సర్పంచులు మామిడి శోభ శ్రీనివాస్, ఒగ్గు కిరణ్, కొండేటి మౌనిక పవన్, వగ్గు రవి, మాజీ సర్పంచులు జానిమియా, నాగరాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి మంజుల, సీసీలు పద్మావతి, వెంకన్న, వివోఏలు గీతారాణి, కార్యదర్శులు సోమయ్య, అఖిల్, నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## బిడిఎస్పీలో నిరుద్యోగులకు మొండి చెయ్యి

### ○కొత్తవారికి ఏపిఎంల 'కొరివి'.. ○నిబంధనలు తుంగలో తొక్కి పాతవారికే డబుల్ జీతాలు




**మర్రిగూడ,ఏప్రిల్ 10 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లాలో మహిళా సంఘాల ద్వారా, వ్యాపార రుణాల పంపిణీ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,(బిడిఎస్పి) బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్ల నియామకాల పైలెట్ ప్రాజెక్ట్, మునుగోడు, చండూర్, మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు మండలాలలో మహిళా సంఘం సభ్యులను ఉపాధి కల్పన లక్ష్యంగా గ్రామాలలో చిన్న చిన్న వ్యాపారాలను ప్రోత్సహించేందుకు లక్ష నుండి అయిదు లక్షల వరకు, వ్యాపార రుణాలు తీసుకునే వారికి తోడ్పాటు నందించేందుకు, క్లస్టర్‌కు ఒకరి చొప్పున బిడిఎస్పీలును నియమించారు. వీరితో పాటుగానే అకౌంటెంట్లను కొత్తగా నియమించాల్సి అవసరం ఉండగా, మండల స్థాయిలో ఉన్న ఏపిఎంలు ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. కొత్త వారికి ఉపాధి కల్పించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను బేకాతరు చేస్తూ, ఇప్పటికే విధుల్లో ఉన్న ఎంఎస్ అకౌంటెంట్లకు, ఈ అదనపు బాధ్యతలు అప్పగించి, వారికే డబుల్ జీతాలు ఇప్పించుకుంటూ, సొంత ఎజెండాలను అమలు చేస్తున్నారని సమాచారం. అర్హులైన నిరుద్యోగులకు అవకాశం ఇవ్వకుండా, పాతవారితోనే పబ్బం గడుపుతున్న, ఈ వ్యవహారంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఏపిఎంల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసి, కొత్త అభ్యర్థులకు న్యాయం చేయాలని, స్థానిక మహిళా సంఘాలు నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.